# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

శనివారం 1-11-2025 పేజీలు : 10




### నాలాల 'కబ్జా'లను తొలగించాల్సిందే..

## ఎంతటివారైనా

# 'ఉపేక్షించేది లేదు'

7 లో..



**హెలికాప్టర్ లో ఏరియాల్ సర్వే లో సీఎం**

**వరంగల్ లో వరద బాధితుల ఇండ్లను పరిశీలించిన ముఖ్యమంత్రి**

**క్షేత్ర స్థాయిలో దెబ్బ తిన్న రోడ్డులను మంత్రులతో కలిసి పరిశీలించిన ముఖ్యమంత్రి**



వరంగల్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): నాలాల కబ్జాలను తొలగించాల్సిందే.. ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం హెలికాప్టర్ లో వరంగల్, హనుమకొండ నగరాలను ఏరియాల్ సర్వే లో పరిశీలించారు. అనంతరం హనుమకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో హెలిపాడ్ వద్దకు చేరుకున్నారు. ఆర్ట్స్ కళాశాల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సురేఖ, ఎంపీ, ఎమ్మెల్యే లు ఘన స్వాగతం పలికారు. హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, స్వాగతం పలికారు.

# సీఎంకు ఘన స్వాగతం







**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):**
హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి లకు రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, డిప్యూటీ స్పీకర్ రామ చంద్రనాయక్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు తదితరులు ఘన స్వాగతం పలికారు. ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న ముఖ్య మంత్రి మంత్రులకు స్వాగతం పలికిన వారిలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు మర్యాదపూ ర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు. హెలికాప్టర్ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల్లోని పలు ప్రాంతాలను ఏరియల్ సర్వే చేశారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి ప్రత్యేక వాహనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీ ఎమ్మెల్యేలు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు బయలుదేరారు.

# ఉక్కు మహిళా ఇందిరా గాంధీకి తరిగొప్పుల లో ఘన నివాళులు

**తరిగొప్పుల, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో, గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనుకయ్య అధ్యక్షతన తరిగొప్పుల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తరిగొప్పుల గ్రామశాఖ అధ్యక్షులు పండుగ కనుకయ్య మాట్లాడుతూ "ఇందిరా గాంధీ ఈ దేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చేసిన ఉక్కు మహిళ. పేదల పట్ల ఆమె నిబద్ధతే 'గరీబీ హటావో' నినాదానికి ప్రేరణ. పేదరికం నిర్మూలన, సామాజిక న్యాయం, దేశ సార్వభౌమత్వం వంటి అంశాలపై తీసుకున్న ఆమె ధైర్య నిర్ణయాలు నేటికీ కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం. ఆమె చూపిన ప్రజాసేవా పథం మా కార్యకర్తలకు శక్తి, దేశానికి ఆదర్శం" అని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ బృంగి శివకుమార్,



మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ సంపత్, మండల జనరల్ సెక్రటరీ పింగిలి ఇంద్రారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు కల్వారాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు భీమా నాయక్, సోషల్ మీడియా ఇంచార్జ్ ఎడ్ల నవీన్ కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి పల్సని రమేష్, గ్రామ ఉపాధ్యక్షులు చెన్నూరి మహేందర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేష్, సుంకరి యాదగిరి, దామెర జోసెఫ్, దాసు పలుగ్రామాల అధ్యక్షులు సీనియర్ నాయకులు యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దు-ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేకల రవికుమార్

**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 31 :** అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతన్నలు అధైర్య పడద్దని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేకల రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొంతా తుఫాన్ రావడంతో పత్తి పంటలు, వరి పంటలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఎక్కడైనా పంటలు నష్టపోయిన రైతులు అధికారుల



దృష్టికి తీసుకురావాలని సూచించారు. నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా కల్పించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతులకు అండగా ఉంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని గుర్తు చేశారు, ప్రజా ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

# హలావత్ రమేష్ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి

**రాయపర్తి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఏ .కే తండా గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు హలవత్ రమేష్ శుక్రవారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించిన



రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హలవత్ రమేష్ వృత్తి టిఆర్ఎస్ పార్టీ తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# .మోథా తుఫాన్ మూలంగా దెబ్బతిన్న పంటల పై సర్వే నిర్వహించాలి

## గత వరి యాసంగి పంట పై బోనస్ ఇవ్వాలి

**చెన్నారావుపేట అక్టోబర్ 31 ( ప్రజా జ్యోతి):** గత రెండు రోజులుగా కురిసిన ముంతా తుఫాన్ వర్షాల మూలంగా చెన్నారావుపేట మండల పరిధిలోని పత్తి, మొక్కజొన్న, వరి రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, భారీ వర్షాల మూలంగా కూలిపోయిన నిరుపేదల ఇండ్లకు ప్రభుత్వం వెంటనే ఇండ్లు మంజూరు చేసి పక్కా ఇల్లు కట్టించి ఇవ్వాలని అన్నారు అనంతరం ఎం సిపిఐ యూ చెన్నారావుపేట మండల నాయకుడు జన్ను రమేష్ మాట్లాడుతూ ముంతా తుఫాన్ మూలంగా గత రెండు రోజులు కురిసిన భారీ వర్షాల మూలంగా రైతులు అరుకాలం శ్రమించి కష్టపడి తాము వేసిన పంటలు మొక్కజొన్న, పత్తి, వరి తదితర పంటలను విత్తనాలు నాటి, ఎరువులు వేసి, పురుగుమందులు చల్లి, పంటలను చేతికి వచ్చే సమయంలో ఈ తుఫాన్ మూలంగా పంటలు మొత్తం దెబ్బతిన్నది. పత్తి పంట మునిగిపోయి నల్ల వారుతున్నది. మొక్కజొన్న పంట వర్షాలకు తడిసి మొలకెత్తుతున్నవి. వరి పంట మొత్తం కోత దశకు వచ్చిన ఈ సందర్భంలో నేల వాలిపోయి పూర్తిగా వరి పంట ధ్వంసం అయిపోయినది. అలాగే భారీ వర్షాల మూలంగా రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నవి. చెరువులు, కుంటలు, కాలువలు ధ్వంసం అయినవి. గ్రామాలలో కొన్ని ఇండ్లు దెబ్బ తిన్నా యి అని అన్నారు . ఈ



రకంగా రైతులు సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోవడం జరిగినది. కావున ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పంటలు నష్టపోయిన రైతుల పంటలను యుద్ధ ప్రాతిపదికగా సర్వే జరిపించి పంట నష్టం అంచనాలు వేసి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి, ఇండ్లు కూలిపోయిన పేదలకు వెంటనే పక్కా ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వమే ఇండ్ల నిర్మాణం చేయించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది .డిమాండ్స్.ముంతా తుఫాను మూలంగా నష్టపోయిన రైతాంగానికి పత్తి ఎకరాకు ఒక 40 వేల నష్టపరిహారం, వరి ఎకరాకు 30 వేల రూపాయలు, మొక్కజొన్న ఎకరాకు 20 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి. తడిసిన వరి ధాన్యాన్ని మొక్కజొన్నలను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేసే రైతాంగాన్ని ఆదుకోవాలి,తుఫాన్ మూలంగా దెబ్బతిన్న రోడ్లు చెరువులు కుంటలు తెగిపోయిన వాటిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి,ఇండ్లు కూలిపోయిన నిరుపేదలకు పక్కా ఇల్లు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలి,గత యాసింగ్ పంటపై ఇస్తానన్న బోనస్ డబ్బులను వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలి డిమాండ్ చేయడం జరిగింది.

# భీఆర్ఎస్ పార్టీలో చేరిక



**మహాముత్తారం,అక్టోబర్ 31. ప్రజాజ్యోతి:** యమన్ పల్లి గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పిలమరి సంపత్ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కండువా కప్పి సంపత్ ను భీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపట్ల అవగాహన సదస్సు




**మంగపేట, అక్టోబర్ 31 ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులకు షిటీం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం సైబర్ నేరల వల్ల అనేక మంది నష్ట పోయారని ములుగు జిల్లా ఎస్పి శబరిష్ ఆదేశాల మేరకు అవగాహనా కలిపిస్తున్నట్లు షి టీం సభ్యులు తెలిపారు. సైబర్ నేరాలు జరిగితే 1930 నెంబర్ కు కాల్ చేయాలని తద్వారా డబ్బులను తిరిగి పొందవచ్చునని అన్నారు. ఎవరన్నా మైనర్లకు పెళ్లిళ్లు చేస్తే డయల్ 100 కు కాల్ చేసి తెలపాలని. డిజిటల్ అరెస్ట్ గురించి వివరించారు. మహిళలపై ఇవిటిజింగ్ జరిగితే 181 కాల్ చేసి తెలపాలని విద్యార్థులకు సూచించారు. షీటీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ సమూలాల్. కానిస్టేబుల్ బాలకృష్ణ. మేరాజ్. స్వాతి, పాఠశాల ఎస్ఓ పాయం భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

**రాయపర్తి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోనీ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం భారత తొలి మహిళ మాజీ భారత ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ రమేష్ అధ్యక్షతన నిర్వహించగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఆమె చిత్రపటానికి నివాళులర్పించి ఇందిరాగాంధీ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ రమేష్, మాజీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు నరసింహామూర్తి, ప్రభాకర్, రఫీ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు



# జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా రన్ ఫర్ యూనిటీ నిర్వహించిన

**-ఎస్సై సాకపురం దివ్య**

**ప్రజా జ్యోతి కొత్తపల్లి గోరి అక్టోబర్ 31:** కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో జాతీయ ఐక్యత దినోత్సవం, సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని మండల ఎస్సై సాకాపురం దివ్య, పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రన్ ఫర్ యూనిటీ (2%ని% రన్ ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దివ్య రన్ ఫర్ యూనిటీ రన్ (2%ఖ% రన్ )ను జెండా ఊపి ప్రారంభించి, మాట్లాడుతూ..సర్దార్ వల్లభాయి పటేల్ జాతీయ సమగ్రతకు నిలువెత్తు నిదర్శనం అని, స్వతంత్ర భారత నిర్మాణం లో సర్దార్ వల్లభాయి పటేల్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సర్దార్ వల్లభాయి పటేల్ దేశభక్తి, త్యాగం, అంకితభావం , ప్రజలందరిని ఐక్యంగా ఉంచాలని ఆయన ఆశయం మనకు స్ఫూర్తి నిస్తుందని అన్నారు. ఈ రన్ ద్వారా మన మండలంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను గౌరవించడమే కాకుండా భవిష్యత్ తరాలకు ఐక్యతను అందించాలని సూచించారు. అలాగే రన్ లో పాల్గొన్న యూత్ సభ్యులను, విద్యార్థిని,విద్యార్థులను, పలువురు నాయకులను ఆమె అభినందించారు. మండలంలో శాంతి, భద్రతల విషయంలో, మండలానికి మంచి జరిగే కార్యక్రమాల విషయంలో అందరూ ఐక్యంగా ముందుకు వెళ్దామని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కొత్తపల్లి గోరి, జగ్గయ్యపేట పాఠశాల విద్యార్థులు, గ్రామ నాయకులు




వంచనగిరి వీరేశం, ఈర్ల శ్యామ్, స్నేహ యూత్ అధ్యక్షుడు ఆవుల రాజు, ఛాలెంజ్ యూత్ ఉపాధ్యక్షుడు పల్లెబోయిన రాజేందర్, యూనిక్ యూత్ అధ్యక్షుడు సుఖినే అఖిల్, బిల్ల రాకేష్, ఈర్ల రాంబాబు, పుట్ట రాంబాబు, యువ నాయకులు పసుల రాకేష్, పల్లెబోయిన తిరుపతి,సాధు తిరుపతి, నిమ్మల సునీల్, పకిడే హరీష్, కట్ల రాజ్ కుమార్, సుఖినే అనిల్,దొంతుల నరేష్ ,రఘుసాల రాజు, బొమ్మకంటి సాంబయ్య, నెల్లి వేణు, ఈర్ల యాకుబాబు, దొంతుల నరేందర్, కమలాకర్, ఆటో యూనియా సభ్యులు మహేందర్, ఈర్ల రాజు, దేవరాజు, శ్రీనివాస్, యుగంధర్,పుట్ట విజయ్, సాయి కృష్ణ, గణేష్, బమ్మ రవీందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు నిర్దిష్ట వ్యవధిలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా:కే మల్లికార్జునరావు**



**రఘునాథపల్లి, అక్టోబర్ 31 ( ప్రజాజ్యోతి):** వృద్ధులు నిర్దిష్ట వ్యవధిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. మల్లికార్జునరావు సూచించారు. శుక్రవారం మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో ప్రభుత్వ హోమియో ఆసుపత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వయో మిత్ర హోమియో ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వృద్ధులకు వివిధ రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా వృద్ధులకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున రావు మాట్లాడుతూ వృద్ధులు ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలన్నారు. వైద్యులు సూచించిన మందులు మాత్రమే సమయానికి వేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్,డాక్టర్ మమత, డాక్టర్ నోమియా, డాక్టర్ గీతారెడ్డి, డాక్టర్ స్రవంతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్ కిషన్,డిపిఓ కుమార్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ గౌడ్,గ్రామస్తులు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణధానంతో సమానం.. ఏసీపీ చేతన్

**-రక్తం ఇచ్చి ప్రాణం రక్షించండి - రక్తదానానికి ముందుకు రండి... సిఐ అబ్బయ్య**

**-మహాదానంగా రక్తదానంఎస్సై శ్రీదేవి-యువత సేవా స్ఫూర్తికి పోలీసుల అభినందనలు**

**-పోలీసుల పిలుపుకు స్పందించిన రెయిన్బో యూత్**

**తరిగొప్పుల, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** పోలీసుల అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జనగాం నెహ్రూ పార్క్ సమీపంలోని కామాక్షి ఫంక్షన్ హాల్లో ఏసీపీ పండరి చేతన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ చేతన్ మాట్లాడుతూ, "రక్తదానం మహాదానం. ప్రాణాలను కాపాడే పవిత్రమైన సేవ ఇది. యువత ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ముందుండాలి" అని పిలుపునిచ్చారు. అమరులైన పోలీసులకు నివాళిగా నిర్వహించిన ఈ శిబిరంలో, సిఐ అబ్బయ్య, ఎస్సై శ్రీదేవి సూచనలతో రెయిన్బో యూత్ సభ్యులు హరి ప్రసాద్, మధు మండల



కేంద్రానికి చెందిన పలువురు రక్తదానం చేసి సేవా స్ఫూర్తిని చాటారు. రక్తదానం చేసిన వారిని సిఐ అబ్బయ్య ప్రత్యేకంగా అభినందిస్తూ, "సమాజానికి అవసరమైన సమయంలో ముందుకొచ్చి రక్తదానం చేయడం మనిషి ధర్మం" అని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం రక్తదానము చేసిన వారికి గుర్తుగా సర్టిఫికెట్లు, శక్తివంతమైన పండ్లను అందజేసి వారిని ప్రోత్సహించారు. కార్యక్రమంలో తరిగొప్పుల ఎస్సై గుగులోత్ శ్రీదేవి, నర్మెట ఎస్సై నాగేష్, కానిస్టేబుల్ కనుక రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట/ అక్టోబర్ 31( ప్రజా జ్యోతి ):** ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లాలో తుఫాన్ కారణంగా నర్సంపేటతో పాటు పలు నియోజకవర్గాల్లో పంటలు ఆస్తులకు భారీ నష్టం సంభవించడంతో, నష్టాన్ని ప్రత్యక్షంగా అంచనా వేయడానికి శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాకు విచ్చేశారు. సీఎంను జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం సీఎం తో కలిసి వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి, నర్సంపేట నియోజకవర్గంలో తుఫాన్ వల్ల జరిగిన పంట నష్టాన్ని సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే పలు గ్రామీణ రహదారులు దెబ్బతిన్నాయని, వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన అన్ని సహాయ చర్యలు తక్షణమే ప్రారంభిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# రక్తదానం ఒక గొప్ప సేవ

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :** ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయాలని, అలా చేయడం వల్ల దాతలకు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జనగాం లోని నెహ్రూ పార్క్ సమీపంలో గల కామక్షి ఫంక్షన్ హాల్ లో పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ రక్తదానంతో అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. సమాజంలో రక్తదానం అత్యంత మహత్తర సేవ అని, ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల సేవలను చిరస్మరణీయంగా నిలుపుకోవాలన్నారు. కార్యక్రమ అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్, పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**బిజెపి మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్**

**టేకుమట్ల అక్టోబర్ 31 ప్రజాజ్యోతి న్యూస్ :** మొంథా తుపాన్ వల్ల టేకుమట్ల మండలంలోని అనేక గ్రామాలల్లోపత్తి,వరి,మొక్కజొన్న రైతులు తీవ్రంగానష్టపోయారని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్ పేర్కొన్నారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి శ్రమించి ఎంతో పెట్టుబడిపెట్టిపండించిన పంట చేతికి వచ్చే సమయానికి నీటి పాలు అయిందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న అన్నమో రామచంద్ర అని ఏడ్చే రోజు వచ్చిందన్నారు. తక్షణమే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు మండల వ్యాప్తంగా నష్టపోయిన పంటలను సర్వే చేసి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 31:**
11కేవీ బుద్ధారం ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కావున ఉదయం 09:00 గంటల నుండి మధ్యానం 01:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరాని విద్యుత్ ఏఈ వెంకటరమణ కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** జయశంకర్



భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి అమరేశ్వర ఆలయ పూజారి గొడవర్తి నాగరాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సూరారం గ్రామంలో వివాహ కార్యక్రమం ముగించుకొని బైక్ పై అంబటి పెల్లికి వెళ్లే రహదారిలో అడవి పంది అడ్డు రావడంతో తప్పించే ప్రయత్నంలో అదుపుతప్పి కింద పడిపోయి మృతి చెందాడు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఇందిరా గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఈర్ల రాంబాబు**




**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి అక్టోబర్ 31:**
కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఈర్ల రాంబాబు ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి అయిన శ్రీమతి ఇందిరాగాంధీ యొక్క వర్ధంతి సందర్భంగా శ్రీమతి ఇందిరా గాంధీ గారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంచనగిరి వీరేశం టౌన్ ప్రెసిడెంట్ పల్లెబోయిన తిరుపతి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఈర్ల శ్యాము యూత్ ఉపాధ్యక్షులు పసల రాకేష్ మండల నాయకులు ఈర్ల యాకుబాబూ ఈర్ల రాజు మహమ్మద్ బాషిద్. పుట్ట రాంబాబు ఏంజాల సురేషు. యశ్వంతు. బొమ్మ కంటి వెంకటేశం బొజ్జం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి రామకృష్ణగౌడ్ పరామర్శ



**టేకుమట్ల అక్టోబర్ 31 ప్రజాజ్యోతి న్యూస్ :**
మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పెర్కకారి. నర్సింగారావు తల్లి కౌసల్య ఇటీవలమృతిచెందగా, శుక్రవారం జరిగినఆమె దశదినకర్మకార్యక్రమానికి టేకుమట్ల జేఏసీ కన్వీనర్, కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణగౌడ్ నాయకులతో హాజరై, మృతురాలి చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి పప్పుల శంకర్, నాయకులు బుర్ర శంకర్ గౌడ్, బొమ్మ శరత్ గౌడ్, వెంకట్ నాయక్, కోయల రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అటకెక్కిన ప్రజాపాలన వృధా అవుతున్న ప్రజాధనం

**ధర్మసామాజ్ పార్టీ కార్యదర్శి-కండే రవి**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 31:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం యొక్క తీరు చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు కనబడుతున్నదని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి అన్నారు శుక్రవారం రోజున మండల కేంద్రంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు. అనంతరం మాట్లాడుతూ



కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు గత బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు మండల కేంద్రంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లోపించిందని ఇవి నివాసయోగ్యానికి పనికిరావని తెలుపుతు పలుమార్లు పత్రికల ద్వార మీడియా ద్వార చెప్పడం జరిగింది మరి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాగానే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సుందరీకరణ చేసి పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నదని అన్నారు ఆనాడు పనికిరావు అని నాణ్యత లోపించినవని చెప్పిన మీకు అధికారంలోకి రాగానే ఏవిధంగా నాణ్యమైన ఇండ్లుగా ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కనబడుతున్నాయో చెప్పాలని అన్నారు ప్రజా పాలనలో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి ప్రజాధనాన్ని వృధా చేస్తు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయకుండ కాలయపన చేస్తు రాజకీయం చేస్తున్నారని అదేవిధంగ ఏకపక్ష నిర్ణయాలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నియంతృత్వ పాలన నడుస్తున్నదని ఎమ్మెల్యే సొంత మండలమైన గణపురం మండలంలో అభివృద్ధి పనుల పేరిట ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ప్రశ్నించే వారు లేరని ఇష్టం వచ్చి నట్లు చేస్తున్నారని వారు అన్నారు. మీరు ఈ విధంగానే పాలన చేస్తే రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో మీకు తగిన బుద్ధి చెప్పక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కుర్రి స్వామినాధన్ ఇంజపెల్లీ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోను సన్మానించిన దళిత సంఘాల నాయకులు

**నల్లబెల్లి /అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి ):**
నల్లబెల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన శుభనివాష్ ని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు పరికికోనేల్, పరికి రత్నం, బట్టు సాంబయ్య మాట్లాడుతూశుభనివాస్ విధి నిర్వహణలో క్రమశిక్షణతో పాటు నిరుపేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా చేరవేసి ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తగా సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరికి సూర్యం, సుమన్, ఎల్పీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ అభీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపూర్ చెరువు మత్తడిని మరియు బాంజీపేట వద్ద వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**రఘునాథపల్లి, అక్టోబర్ 31( ప్రజాజ్యోతి ):**
రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ చెరువు మత్తడిని, మరియు బాంజీపేట వాగుపై ఉన్న లో లెవల్ వంతెనను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇబ్రహీంపూర్ చెరువు మత్తడి వద్ద రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో వెంటనే మారమ్మత్తు చేయాలని అధికారులను ఆదేశించారు. మత్తడి వద్ద వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరద ప్రవాహం వచ్చిన తీరును స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాంజీపేట వాగు వరద ప్రవాహానికి పూర్తిగా కొట్టుకుపోయిన లో లెవల్ వంతెనను పరిశీలించారు. వాగు పై శాశ్వతంగా ఉండే విధంగా హైలెవల్ వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే వంతెన నిర్మాణం జరిగే వరకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్డు డైవర్షన్ కు కూడా అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. వంతెన నిర్మాణానికి సుమారు 10కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఎమ్మెల్యే ప్రాథమికంగా అంచనా వేశారు. భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని సుమారు 10కోట్లతో చేపట్టనున్న బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి కావడానికి దాదాపు ఏడాది కాలం పడుతుందని అందుకు రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు మహమ్మద్ బాష్మియా, తోటకూరి రమేష్, మండల నాయకులు, మరియు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



రాయపర్తి అక్టోబర్ 31 ప్రజా జ్యోతి :
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం భారత తొలి మహిళ మాజీ భారత ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ రమేష్ అధ్యక్షతన నిర్వహించగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఆమె చిత్రపటానికి నివాళులర్పించి ఇందిరాగాంధీ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ రమేష్, మాజీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు నరసింహమూర్తి, ప్రభాకర్, రఫీ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## మైలారం రిజర్వాయర్ గేట్లను మూసివేయాలి

**మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్**



రాయపర్తి అక్టోబర్ 31 ప్రజా జ్యోతిః
మొంత తుఫాను ప్రభావంతో భారీగా వర్షాలు కురవడంతో మైలారం రిజర్వాయర్ లోకి పూర్తి నీటిమట్టానికి సమాంతరంగా నీరు చేరడంతో అధికారులు గురువారం రిజర్వాయర్ నీటిని గేట్లు ఎత్తి వేశారు. దీంతో సమీప రైతుల పొలాలన్నీ నీటితో నిండిపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నీటిని వదలడంతో పొలాలు అన్ని మునిగిపోయాయని వెంటనే గేట్లు మూసివేయాలని ఎస్సారెస్పీ డీఈ ని కోరినా మాజీ జెడ్పిటిసి రంగకుమార్ గౌడ్ .వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలోబ్యాలెన్సింగ్ రిజర్వయర్ గేట్లను లేపి నీటిని వదలడంతో కాలువ లో నీటి ప్రవాహం ఎక్కువ అవ్వడం వల్లన కోతకు వచ్చిన వరి పొలాలు నీటిలో మునగటం వల్లన రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించి ఎస్సా ఎస్ ఆర్ ఎస్ పి డి ఈ కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి గేట్లను మూసివేయావలిసిందిగా తెలిపిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ , గేటు మూసి వేయడంతో నీరు తగ్గి పోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు రైతులు పాల్గొన్నారు.

## కొట్టుకొని పోయిన యువతి శ్రావ్య ఆచూకీ లభ్యం..దమ్మన్నపేట లో విషాదం

ప్రజా జ్యోతి జఫర్ గడ్ అక్టోబర్ 31:
జనగామ జిల్లా జఫర్ గడ్ మండలం శంకర్ తండా సమీపంలో బైక్ పై వెళ్తున్న ప్రేమజంట వాగు ఉధృతికి కొట్టుకోనిపోయింది చెట్టు కొమ్మ సాయం తో యువకుడు శివకుమార్ బయట పడగా, యువతి శ్రావ్య ఆచూకీ దొరకలేదు ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసులు పడవల సాయం తో రెండు రోజులు గా గాలింపు నిర్వహించి, శుక్రవారం శంకర్ తండా సమీపంలోని కుంటలో ఆమె మృత దేహాన్ని గుర్తించారు.మృతురాలు వర్ధన్నపేట మండలం దమ్మన్న పేట లో విషాద ఛాయలు అలుము కొన్నాయి.పోలీసులు పోస్ట్ మార్టం కోసం జనగామ ఏరియా ఆసుపత్రి కి మృత దేహాన్ని తరలించారు.తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

**- బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణ చందర్**

మహాముత్తారం,అక్టోబర్ 31. ప్రజాజ్యోతిః
మండలంలో మొంథా తుఫాన్ వల్ల నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని బిజెపి మండల అధ్యక్షుడు పూర్ణ చందర్ అన్నారు.శుక్రవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని స్థంభంపల్లి పిపి మహాముత్తారం,మీనాజీపేట గ్రామాలలో మొంథాతుపాన్ తో నేలకు ఒరిగిన పంట పొలాలను తడిసిన పత్తి చెట్లను పరిశీలించారు.వరి పంటలు నేలకొరిగి పత్తి పూర్తిగా తడిసిపోయి నల్లగా మారే అవకాశం ఉందని దీని ద్వారా రైతులు నష్టపోయారని తెలిపారు.వ్యవసాయ అధికారులను ప్రభుత్వం వెంటనే ఆదేశించి నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.రైతులను విస్మరిస్తే భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపడతామని ప్రకటించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు డాక్టర్. రఫీ మానేటి శేఖర్ మండల ఉపాధ్యక్షులు పసుల శివ



లింగమల్ల సదువలి రావు యువ మోర్చా అధ్యక్షులు నవీన్ కోశాధికారి నితిన్, కార్యదర్శి కిషోర్ యువ మోర్చా ప్రధాన కార్యదర్శి వంశీ యువ మోర్చా ఉపాధ్యక్షులు ఉదయ్ నాయకులు బౌత్ లచ్చన్న అరుణ్ తిరుపతి ఐలయ్య సమ్మయ్య రాజబాబు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పంకెన గ్రామంలో అటవీశాఖ సెక్షన్ అధికారి మృతి

**మృతిపై పూర్తి విచారణ జరపాలి - మృతుని భార్య**

**మృతుని కుటుంబానికి నష్టపరిహారం అందించాలి - ప్రజాసంఘాల నాయకులు**

**అటవీశాఖ తరపున న్యాయం చేస్తాం - డీఎఫ్ఓ**

పలిమెల అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)ః
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామంలో అటవీశాఖ సెక్షన్ అధికారి జమీల్షా మృతిచెందిన సంఘటన శుక్రవారం రోజున చోటుచేసుకుంది. పలిమెల రేంజ్ అటవీ శాఖలో పలిమెల సెక్షన్ అధికారిగా రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న జమీల్ షా పంకెన గ్రామంలో గది అద్దెకి తీసుకొని అక్కడి నుండి విధులు నిర్వహిస్తున్న విషయం విధితమే కాగా శుక్రవారం




రోజున అటవీశాఖ బేస్ క్యాంప్ సిబ్బంది విధులలో భాగంగా రూమ్ వద్దకు వచ్చి చూసేసరికి మృతి చెంది ఉన్నాడని గ్రహించి ఉన్నతాధి కారులతో పాటు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారనీ తోటి అధికారులు తెలుపడం జరిగింది. మృతుని భార్య మెస్రం రాధ తెలిపిన వివరాల ప్రకారం ఉన్నతాధికారుల ఒత్తిడి ఉందని తెలుపుతూ మృతి పై పూర్తి విచారణ జరపాలని పోలీసులను కోరామని తెలిపారు. ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ఉద్యోగం తో పాటు నష్ట పరిహారం అందించాలని కోరారు. జిల్లా అటవీ శాఖ అధికారి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి మా శాఖ తరుపున తగిన న్యాయం చేస్తామని అన్నారు. మృతదేహాన్ని పోస్టుమర్టర్ నిమిత్తం మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది.

## ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**-కేజీకేస్ జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య**

రఘునాథపల్లి, అక్టోబర్ 31 ( ప్రజాజ్యోతి)ః
రఘునాథపల్లి మండలం బానాజీ పేట గ్రామంలో.సంఘం కార్యాలయంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కుర్ర రాజు నామాల యాదగిరి అధ్యక్షతన జరిగిన. కార్యక్రమంలో పాల్గొని కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా 3 వ మహాసభ కరపత్రంను ఆవిష్కరించారు అనంతరం .బాల్నే వెంకట మల్లయ్య వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15% రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదు సొసైటీ టి ఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలి.,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని . ప్రమాదానికి గురైన గీత కార్మికులకు జిల్లాలో సుమారు 2. కోట్లు పెండింగులో ఉన్న ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి. కాటమయ్య సేఫ్టీ మోకులు వృత్తి చేసేవారందరికి ఇవ్వాలి. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలి. మెడికల్ బోర్డు విదానం తొలగించాలి. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ కు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి చేయూత పథకం ద్వారా 4వేలు ఇవ్వాలి. కల్లుగీత కార్మికులందరికి వృత్తికి ఉపయోగ పడే ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి 5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్ ని సమర్దవంతంగా నిర్వహించాలి.



ప్రతి సొసైటికి చెట్ల పెంపకానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలి. లేదా కొనివ్వాలి. టిడిపి ప్రభుత్వం హయాంలో జిల్లాలో ఇచ్చిన 48 సొసైటీల భూములకు ఫెన్సింగ్ చేయించాలి. తాటి, ఈత, జీనుగు, ఖర్జూర తదితర కల్లునిచ్చే పొట్టి చెట్లు నాటాలి నీరా,తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు జనగామ జిల్లా కేంద్రంలో నెలకొల్పాలి. గౌడ యువతీ యువకులకు ఉపాది కల్పించాలి.తాటి ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టం తీసుకరావాలి. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలి అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విదంగా గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గైని శ్రీనివాస్, టి సి ఎస్ అధ్యక్షులు పగిడిపల్లి రాజు, మాచర్ల యాదగిరి, బిక్షపతి పగిడిపల్లి కృష్ణ సమ్మయ్య బీసు సోమయ్య మల్లాపురం రాజు మాచర్ల వేణు శ్రీను, అశోక్, గైని రామచందర్ శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమాన్ని పరిశీలించిన

### జిల్లా పశు వైద్య సంరక్షణ అధికారి డాక్టర్ కుమారస్వామి

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి టీకా కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్య సంరక్షణ అధికారి డాక్టర్ కుమారస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు టీకా పశువులను వైరల్ వ్యాధుల నుండి రక్షించడంలో రైతులకు ఆర్థిక నష్టాలను నివారించడంలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచడంలో అత్యంత ముఖ్యమైనదిగా ఈ టీకా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి,



మహాదేవపూర్ వెటర్నరీ డాక్టర్ రాజబాబు, తో పాటు గోపాల మిత్రలు, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

## కోతుల బారి నుండి రక్షణ కోసం భోజనశాలకు మెష్..దాతృత్వం చాటుకున్న ఉపాధ్యాయులు

**ప్రజా జ్యోతి జఫర్ గడ్అక్టోబర్ 31:** జఫర్ గఢ్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరోసారి దాతృత్వం చాటుకున్నారు...గతంలో విద్యార్థులకు శుద్ధమైన మినరల్ వాటర్ అందించాలనే ఉద్దేశ్యంతో ?30000 విలువైన వాటర్ ప్యూరిఫయర్ అందించగా... ఇప్పుడు పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన భోజనశాల కిటికీలు... వెంటిలేటర్లకు ఐరన్ మెష్ తో ఫెన్సింగ్ వెల్డింగ్ చేయించారు... విద్యార్థులు భోజనాలు చేస్తుంటే కిటికీ గ్రిల్స్ నుండి కోతులు లోపలికి ప్రవేశించి నానా భీభత్సం సృష్టించేవి... అంతేకాకుండా పాఠశాలకు సెలవులు వస్తే భోజనశాల లోపలే తిష్ట వేసి మలమూత్రాదులతో అపరిశుభ్రంగా చేసేవి...ఈ బెడద నుండి తప్పించేందుకు పాఠశాలలో గత విద్యా సంవత్సరం నూతనంగా పదోన్నతులు.. బదిలీలపై వచ్చిన ఉపాధ్యాయులు... అప్పటికే పని చేస్తున్న ఉపాధ్యాయులు అంతా కలిసి ?21000 ,ఖర్చు భరించి ప్రధానోపాధ్యాయుల కార్యాలయ గదికి... కంప్యూటర్ గదికి... స్టాఫ్ రూమ్ కు కూడా ఇదే రకంగా ఐరన్ మెష్ తో ఫెన్సింగ్ జాలీని వెల్డింగ్ చేయించారు... ఈ సందర్భంగా



పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ మా పాఠశాల ఉపాధ్యాయులు కేవలం విద్యార్థుల విద్యాభివృద్ధికి మాత్రమే కాకుండా పాఠశాల మౌలిక సదుపాయాల కల్పన కోసం కూడా తాము స్వయంగా ఖర్చులు భరిస్తున్నారని తెలిపారు... ఈ క్రమంలోనే ఒక వాష్ రూమ్... వాటర్ ప్యూరిఫయర్... ప్రస్తుతం స్టాఫ్ రూమ్.. కంప్యూటర్ రూమ్... భోజనశాల కిటికీలు వెంటిలేటర్లకు ఐరన్ మెష్ జాలీ వెల్డింగ్ చేయించి కోతుల నుండి రక్షణ కల్పించారని వివరించారు... ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను గ్రామ మాజీ సర్పంచ్ తాటికాయల అశోక్..మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీమతి యార నీలమ్మ సోమిరెడ్డి... అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి రాపర్తి రమ కొనియాడారు.. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పసునూరి కవిత.. కడారి వసంత .. గాదె వెంకట స్వామి... వెంగల జితేందర్.. దామెర ఉపేందర్... మేదుగు వనజాత..పోరిక మంజుల.. భూక్యా వంశీకృష్ణ.. దీకొండ మాధవి.. ఆఫీస్ సబార్డినేట్ మామూనూరి ప్రశాంత తదితరులు పాల్గొన్నారు..

# యువతి గల్లంతైనా బొల్ల మత్తడిని సందర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### యువతి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే కడియం



**ప్రజా జ్యోతి జఫర్ గడ్అక్టోబర్ 31:** జఫర్ గడ్ మండలం ఏబి తండా సమీపంలోని బొల్ల మత్తడి వద్ద రెండు రోజుల క్రితం యువతి గల్లంతైనా ప్రదేశాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి సందర్శించారు. వరద ఉధృతిని స్థానిక నాయకులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరగకుండా బొల్ల మత్తడి వద్ద మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. గల్లంతైనా యువతి మృతదేహాన్ని ఈ రోజు ఉదయం గుర్తించినట్లు, పోస్టుమార్టం నిమిత్తం జనగామ అస్పత్రికి తరలించినట్లు స్థానిక ఎస్సై ఎమ్మెల్యే కి తెలిపారు. అనంతరం అక్కడే ఉన్న యువతి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. యువతి మృతి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరపాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పోస్టుమార్టం నివేదిక రాగానే సమగ్ర విచారణ చేసి న్యాయం చేస్తామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. వీలైనంత తొందరగా డిజాస్టర్ మేనేజ్ మెంట్ ద్వారా 5లక్షల ఆర్థిక సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక తహసీల్దార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ నాయకులు మంచాల ఎల్లయ్య, రాజేష్ నాయక్, జ్యోతి యాకయ్య, రడపాక, సుదర్శన్, దానియేలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయుల శిల్ప సంపద అద్భుతం

### -చారిత్రక నిర్మాణాలను భావితరాలకు అందించాలి

### -ప్రిన్సిపల్ జిల్లా జడ్జ్ చిట్టూరి రమేష్ బాబు

### -కార్తిక శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు





**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 31:** కాకతీయుల శిల్పసంపద ఎంతో అద్భుతమని చారిత్రక నిర్మాణాలను భావితరాలకు అందించాలని భూపాలపల్లి ప్రిన్సిపల్ జిల్లా జడ్జి సిహెచ్ చిట్టూరి రమేష్ బాబు అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆయన స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గణపతి నందీశ్వరుడు పూజ అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలు పూలమాలలను అందజేశారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.వారి వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఉన్నారు.

## కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్ల వితరణ

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 31:** గణపురం మండల కేంద్రం లోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నవంబర్ 5వ తేదీన నిర్వహించే కార్తీక దీపోత్సవానికి గణపురం మండల కేంద్రానికి చెందిన గాజర్ల రఘుపతి గౌడ్, రమ దంపతుల కుమారుడు గాజర్ల చింటూ గౌడ్ శుక్రవారం నూనె క్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి నూనె క్యాన్లను అందజేసిన గాజర్ల చింటూ గౌడ్ కు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో దూల కుమారస్వామి గౌడ్, నారగాని రాములు గౌడ్ పాల్గొన్నారు.



## రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి

### బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 31:** గణపురం మండలం లో మెంథా తుపానుతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది.ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.ఈ తుపాన్ ఊహించలేనిది,రైతులకు జరిగిన నష్టం మాటల్లో చెప్పలేనిది ధాన్యం తడిసిపోవడం పంటలు నేలరాలిపోవడం వరదల్లో కొట్టుకుపోవడం చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఆరుగాలం శ్రమించి కోతకు సిద్ధమైన పంట నీటిపాలైందని, రైతుల కష్టం వృథా అయిందని పేర్కొన్నారు.రైతుల బాధ వర్ణనాతీతమని, వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు.యూరియా,విత్తనాలు దొరకక, రైతు భరోసా ఆలస్యమై, ఇప్పటికే రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.ప్రభుత్వానికి రైతులను నిజంగా ప్రేమిస్తే, వెంటనే నష్టపరిహారం రైతుల అకౌంట్లలో జమ చేయాలి అని డిమాండ్ చేశారు.గణపురం రైతాంగానికి తాను అండగా ఉంటానని, నష్టపరిహారం కోసం ప్రభుత్వంపై పోరాటం చేస్తానని స్పష్టం చేశారు.మెంథా తుపాను రైతులకు కన్నీరు మిగిల్చిందని, వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# నాలాల 'కబ్జా'లను తొలగించాల్సిందే..

# ఎంతటివారైనా 'ఉపేక్షించేది లేదు'

**హెలికాప్టర్ లో ఏరియాల్ సర్వే లో సీఎం**

**వరంగల్ లో వరద బాధితుల ఇండ్లను పరిశీలించిన ముఖ్యమంత్రి**

**క్షేత్ర స్థాయిలో దెబ్బ తిన్న రోడ్లులను మంత్రులతో కలిసి పరిశీలించిన ముఖ్యమంత్రి**





**వరంగల్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):**
నాలాల కబ్జాలను తొలగించాల్సిందే.. ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. శు క్రవారం హెలికాప్టర్ లో వరంగల్, హనుమకొండ నగరాలను ఏరియాల్ సర్వే లో పరిశీలించారు. అనంతరం హనుమకొండ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో హెలిపాడ్ వద్దకు చేరుకున్నారు. ఆర్ట్స్ కళాశాల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సురేఖ, ఎంపీ, ఎమ్మెల్యే లు ఘన స్వాగతం పలికారు. హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, తదితరులు ఘన స్వాగతం పలికారు. ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రులకు హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి ప్రత్యేక వాహనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీ ఎమ్మెల్యేలు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకున్నారు. హనుమకొండ లోని సమ్మయ్య నగర్, పోతన నగర్ లోని బాధితుల ఇండ్లలోకి సీఎం వెళ్లి ఇండ్లను పరిశీలించి, బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. వరద ప్రవాహంలో కొట్టుకు పోయిన రోడ్లను పరిశీలించారు. అనంతరం భారీ వర్షాలతో జరిగిన పంట, ఆస్తి, ప్రాణ నష్టాలపై మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ లతో కలసి రాష్ట్రస్థాయి అధికారులు, 12 జిల్లాల కలెక్టర్లు, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పంట నష్టం, పశు సంపద, అన్ని శాఖలకు సంబంధించి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నష్టానికి సంబంధించి నివేదికలు తెప్పించాలని సూచించారు. ఇందుకు ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోని నష్టాన్ని అంచనా వేయాలని తెలిపారు. నియోజక వర్గాల్లో సర్వే చేసి ప్రజా ప్రతినిధులు తమ నియోజక వర్గాలకు సంబంధించిన నష్టాన్ని కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని తెలిపారు. తుఫాను ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోవడంలో అలసత్వం వహిస్తే చర్యలు ఉంటాయన్నారు. కేంద్రం నుంచి రాబట్టుకోవాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం రాబట్టుకుంటుందని అందుకు అధికారులు ప్రభుత్వానికి సహకరించాలని తెలిపారు. నష్టం జరిగిన ప్రాంతాల్లో తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. సమన్వయ లోపంతో సమస్యలు పెరుగుతున్నాయి. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నాలాల కబ్జాలను తొలగించాల్సిందేనని.. ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పది మంది కోసం పదివేలమందికి నష్టం జరుగుతుంటే ఉపేక్షించొద్దని అధికారులకు తెలిపారు. దీనిపై అధికారులు స్పష్టమైన నిర్ణయంతో ముందుకు వెళ్లాలని చెప్పారు. వరదలు తగ్గిన నేపథ్యంలో శానిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వరదల్లో ప్రాణ నష్టం జరిగినచోట రూ. 5 లక్షలు పరిహారం ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకు సంబధించి వివరాలు సేకరించి పరిహారం బాధితులకు అందేలా చూడాలన్నారు. పంటనష్టం, పశు సంపద నష్టపోయిన చోట వారికి పరిహారం వేగంగా అందించాలన్నారు. ఇసుక మేటలు పేరుకున్న రైతులను ఆదుకునేందుకు అంచనాలు వేసి నివేదిక ఇవ్వాలన్నారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి, ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించలన్నారు. మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేసి, స్మార్ట్ సిటీలో చేయాల్సిన పనులపై ప్రత్యేక నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. ఎక్కడా పనులు ఆపే ప్రసక్తి ఉండొద్దన్నారు. క్షేత్రస్థాయిలో ఒక కో-ఆర్డినేషన్ కమిటీ వేసుకుని పని చేయాలన్నారు. వాతావరణ మార్పులతో క్లౌడ్ బరస్ట్ అనేది నిత్యకృత్యమైంది. దీనికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం వదలండి క్షేత్రస్థాయికి వెళ్లండి అని ఆదేశించారు. కలెక్టర్లు ఫీల్డ్ విజిట్స్ చేసి నివేదికలు పక్కాగా సమర్పించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వరదలకు సంబందించిన ఫోటో ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి పరిశీలించారు. పలువురు బాధితుల నుండి అందిన వినతి పత్రాలను ముఖ్యమంత్రి స్వీకరించి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## గంజాయి కేసులో ముగ్గురు అరెస్ట్

**రిమాండ్‌కు తరలింపు**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండ లంలోని ఎడపల్లి , బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన ముగ్గురిని గంజాయి కేసులో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు మహాదేవ పూర్ సిఐ వెంకటేశ్వర్లు వెల్లడించారు.నమ్మదగిన సమాచారం తో ఎడపల్లి గ్రామ శివారు సమీపంలో అనుమానాస్పదంగా బైక్ పై ముగ్గురు యువకులు కనిపించారని పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా వారిని పట్టుకొని విచారించగా గంజాయి తాగుతున్నామని ఒప్పుకున్నారని జల్సాలకు అలవాటు పడి గంజాయి తాగడం ద్వారా స్నేహితులుగా మారినట్లు తెలిపారు. వారు గంజాయిని తాగుటకు మరియు గంజాయి తాగడం అలవాటు ఉన్న వ్యక్తులకు అమ్మడానికి ఉపయోగిస్తున్నటు తెలిపినారు. వీరి వద్ద నుంచి 150 గ్రాముల గంజాయిని, స్పెండర్ బైక్ ను స్వాధీనము చేసుకోవడం జరిగిందనీ ఒకరు పరారీలో ఉన్నారని సీఐ తెలిపారు. నిందితులు దెబ్బ రాజ్ కుమార్ , శీలం పూర్ణచందర్, కూనరాపు రంజిత్ కుమార్, గా గుర్తించారు.నిందితులను పట్టుకున్న మహాదేవపూర్ పోలీస్ పిసి కిరణ్, విజయ్, అనంత్ మరియు ఐడి పార్టీ సత్యనారాయణ ను సీఐ అభినందించారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం




**వాజేడు, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):**
స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ సమగ్రతకు విశేష కృషి చేసిన దార్శనికుడు, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎస్ఐ జక్కుల సతీష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హనుమాన్ సెంటర్ నుండి మండపాక వెళ్లే దారిలోని డబల్ బెడ్ రూమ్ సముదాయాల వరకు 2కే "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జక్కుల సతీష్ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమైందని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకాలని "రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని, భారతదేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గౌరవకారణమని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని, సమైక్యతా భావాన్ని పెంపొందించాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని, వ్యాయామం మన ఆరోగ్యానికి బలాన్ని ఇస్తుందని, మనసుకు శాంతినిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని యువత, విద్యార్థులు, ఆర్ఎంపీ వైద్యులు, మార్నింగ్ వాకర్స్, వివిధ పార్టీ నాయకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**టేకుమట్ల అక్టోబర్ 31 ప్రజాజ్యోతి న్యూస్**
మండలంలోనిరాఘవరెడ్డిపేట చలివాగు అలాగే నీట మునిగిన పత్తి,వరి పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మెంథో తుపాన్ వల్ల నీటమునిగినష్టపోయినపత్తి,వరిపంటపొలాలను పరిశీలించారు. రైతులను, అగ్రికల్చర్, రెవెన్యూ,సిబ్బందిని నీట మునిగిన పంటల వివరాలను అడిగితెలుసుకున్నారు.మండలంలోని ఏ మేరకు నష్టం వాటిల్లిందో మూడు రోజులల్లో నష్టపోయిన వివరాలను అందించాలని అధికారు లనుఆదేశించారు. వారివెంట తహసీల్దార్ విజయలక్ష్మి,ఎంపిడిఓ అనిత,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతిగౌడ్,చెంద్రయ్య, శ్రీనివాస్ రావు, గోపాల్ తదితరులు పాలుగోన్నారు.

## ఎంపీడీవోకు సన్మానం




**పరకాల అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) :**
పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పెద్ది ఆంజనేయులు 20 నెలలు పదవీకాలం చేపట్టి శుక్రవారం పదవి విరమణ పొందుతున్న శుభ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది వారిని పరకాల పట్టణంలోని గణపతి డిగ్రీ కళాశాలలో సన్మాన మహోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ దంపతులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు వారిని పలు శాఖల అధికారులు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పలువురు రాజకీయ పార్టీల నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించారు వారు 20 నెలల పదవీకాలంలో చేపట్టిన వాటిని గుర్తు చేసుకుంటూ పలువురు ఎంపీడీవోను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

**ఆత్మకూరు, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):**



మృతుల కుటుంబాలను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో ఇటీవలే మృతిచెందిన కొనకటి చందర్ రావు, సామల లక్ష్మి కుటుంబాలను శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గారి వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బిజెపి ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి



**ఆత్మకూరు, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):**
వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఎకరానికి 50 వేల చొప్పున నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బిజెపి ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆత్మకూర్ మండలంలోని ఆత్మకూరు, కామారం, తిరుమలగిరి పలు గ్రామాలలో మొంథా తుఫాన్ కారణంగా నీట మునిగిన నష్టపోయిన రైతన్నల వరి, పత్తి పంటలను బిజెపి ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పర్యటించి నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మొంథా తుఫాన్ కారణంగా పంటలను రైతులను ప్రభుత్వం వెంటనే గుర్తించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు వరి పత్తి నీటిలో మునిగి నష్టం వాటిల్లడం జరిగింది. నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి 50,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం దేశం మొత్తం అమలవుతున్న రాష్ట్రంలో అమలు చేయక, రైతులను ఆదుకోలేక తెలంగాణ సర్కారు చేతులెత్తేసిందన్నారు. మొంథా తుపాన్ కారణంగా ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాలలో చేతికొచ్చిన వరి పంటలు నేలకొరిగి చేతికి రాకుండా అయ్యాయి. రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేయాలని కోరారు. దానివల్ల నష్టపోయిన రైతులకి తక్షణ సాయం అందుతుందని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దాంతో అప్పులపాలై మనోవేదనకి గురికాకుండా ఉండటం కోసం ప్రధానమంత్రి గారు ఫసల్ బీమా యోజన పథకం తెచ్చారు. దీని ద్వారా రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఏమాత్రం అభిమానం ఉన్న రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే వ్యవసాయ అధికారులను అన్ని గ్రామాలకు పంపి పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణం సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య, భూత్ అధ్యక్షులు బూర దశరథం, భయ్యా శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, బూర రామనాథం, టెంకురాల రామారావు, దూధాటి తిరుపతి, మాసంపెల్లి రాజేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపిలేని అధిక వర్షాలతో రైతులకు భారీ నష్టం రైతన్నలకు నష్టపరిహారం చెల్లించాలి

### బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్



**ఎల్కతుర్తి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)**
మండల వ్యాప్తంగా ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాల కారణంగా రైతాంగం తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటుందని పంట నష్టం పై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నష్టపరిహారం ప్రకటించాలని ఎల్కతుర్తి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులను ఉద్దేశించి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రైతు పంటను కొయ్యడానికి సిద్ధం అయ్యాడు కానీ ప్రభుత్వం మాత్రం కళ్ళేదురుగా రైతు బాధ మింగేలా చేసింది ఐకెపి కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా తెరవడం మిల్లర్లను అలర్ట్ చేయకపోవడం వల్ల పంట నీటిలో పాడయింది వర్షం పడకముందే రైతుల కన్నీళ్లు పడుతున్నాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను రుణమాఫీ పేరుతో మోసగించారని పసల్ బీమా పథకంపై అవగాహన కల్పించకపోవడం రైతులకు మరింత నష్టమైందని మండిపడ్డారు ఒక్కో బస్తాకు నాలుగు కిలోల కటింగ్ పెట్టి రైతులను అప్పుల భారం వైపు నెట్టేస్తున్న ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం గురించి ఒక్క క్షణం ఆలోచించ లేదన్నారు రైతే రాజు అన్న మాట ఇప్పుడు కేవలం సభల స్టేజీలపై వినిపించే నినాదంగా మారిపోయింది రైతు పంట మునుగుతుందో లేదో ప్రకటించుకునే ప్రభుత్వం ఆఫీసర్ కూడా లేడు గొలుసు కట్టు కాలువలు ఉంటే ఇవాళ ఇంత నష్టం జరగబోయేదని ఇదేనా రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం? అని ప్రశ్నించారు మండలంలో ఐకెపి సెంటర్ల కోసం స్థలాలు ఇప్పటికీ కేటాయించకపోవడం నష్టపరిహార సర్వేలు కూడా ప్రారంభించకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని బట్టబయలు చేస్తోందని అన్నారు. పంటలు మునిగాయి రైతు కష్టం మట్టిలో కలిసింది కానీ అధికారంలో ఉన్న వారి హృదయాలు మాత్రం రాతిలా గట్టిపడ్డాయి జాతీయ విపత్తు అంటూ బాధ్యత కేంద్రం మీద నెట్టే నైపుణ్యం ఈ ప్రభుత్వానికి ఉంది కానీ బాధలతో ఉన్న రైతు ఇంట పంట పొలాలకు వెళ్లే ధైర్యం లేదు అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు కోసం రాజకీయాలు పక్కన పెట్టే సమయం వచ్చిందని ప్రభుత్వ యంత్రాంగం వెంటనే రైతు పంట నష్టాన్ని అంచనా వేసి నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, జనగాని కిష్టయ్య, ముష్కె వెంకటేష్ యాదవ్, ఆడెపు శ్రీ వర్ధన్, పెరుగు మధు, చిదురాల వెంకటేష్, పుట్ట కనకయ్య, సాంబశివరెడ్డి, శ్యాంసింగ్, చదిరం రాకేష్, కోడెం రమేష్, రమణాచారి, ఉడుత సూర్యనారాయణ, విద్యాసాగర్, పోగుల కార్తీక్, తిరుపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు..

# మహానుభావుల ఆశయాలను కొనసాగిద్దాం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట అక్టోబర్ 31 ప్రజా జ్యోతి :** మహానుభావులైన ఇందిరా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం వీరిద్దరి వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ ప్రధానిగా అనేక సంస్కరణలను అమలు చేసి పేదల అభ్యున్నతికి కృషి చేసిన ధీర వనిత ఇందిరా గాంధీ అని కొనియాడారు. గరిబి హటావో నినాదంతో పేదలకు కనీస అవసరాలైన కూడు,గూడు, గుడ్డ కల్పించి, రాజ భరణాలు రద్దు చేసి బ్యాంకులను జాతీయం చేసిన ఘనత ఇందిరమ్మకే దక్కిందన్నారు. ఉక్కు మహిళగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరవలేనివని, ఆమె ఆశయాలు కొనసాగించాలని కోరారు. అదేవిధంగా భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక దేశంలోని సంస్థానలన్ని ఏకం చేసి నేడు దేశం ఐక్యంగా ఉండేలా చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. ఉక్కుమనిషి, భారత తొలి ఉప ప్రధానిదేశ తొలి హెూంమంత్రిగా, ఉప ప్రధానిగా విశేష సేవలు అందించారు. ధృడమైన సంకల్పం, అచంచల నాయకత్వం ఆయన సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుజ్జన్న చిందం రవి, రఫీ, వరదరాజు, కటయ్య, రాజేందర్ సదయ్య బాసని రవి మార్కండేయ చిరంజీవి రంగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవాలి

### 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి: అక్టోబర్ 31,(ప్రజాజ్యోతి)** మొంథా తుఫాన్ కారణం వల్ల హుస్నాబాద్ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలల్లో వరద ప్రవాహానికి కొట్టుకపోయి అతలాకుతలమైన సందర్భంలో భీమదేవరపల్లి మండలానికి చెందిన ఇసంపెల్లి ప్రణయ్ కల్పన భార్య భర్తలు మొత్కులపల్లి వాగు వద్ద బైకుపై వెళుతున్న దంపతులు వాగులో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయారు. మరొక వ్యక్తి మల్లంపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి రామకృష్ణ అనే యువకుడు నాలుగు నెలల క్రితం వివాహం అయింది. వీరు ముగ్గురు కూడా దళిత కుటుంబాలకు సంబంధించిన వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం వల్ల ఈ ప్రాంతంలో అందరి మండలంలోని ప్రజల మనసులు కలిసివేశాయి. వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకొని 50 లక్షల రూపాయలు , కుటుంబంలో ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తూ, ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ రెండు మూడు రోజులను పట్టిన ఒక నిర్ణయానికి రావాలని చెప్పూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఇలాంటి మరణాలు పునరావృతం కాకుండా వాగుల వద్ద హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మాణం చేపట్టాలని, ప్రభుత్వం సంబంధిత అధికారులకు సమీక్షల ద్వారా ఆదేశాలు జారీ చేయాలని, మరొకసారి ప్రాణనష్టం జరగకుండా ప్రభుత్వం బాధ్యత వహించాలని, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలమకంటి దయాకర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, జేఏసీ భీమదేవరపల్లి కన్వీనర్ ద్యాగల సారయ్య, ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి, వేముల జగదీష్ బీసీ సంఘ నాయకులు, ఎనగందుల లక్ష్మీనారాయణ, రేణుకుంట్ల బిక్షపతి, అంబాల చక్రపాణి, టేకుల కుమార్, స్వామి, రాజశేఖర్, నగేష్, సుధాకర్ సంపత్, పొలు తదితరులు పాల్గొన్నారు.

# బోర్ వెల్ డీసీఎం..బొలెరో ఢీ

## ముగ్గురు మృతి










**భీమదేవరపల్లి: 31 (ప్రజాజ్యోతి)** భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో బోర్వెల్ డిసిఎం బొలేరో ఢీకొన్న ఘటన గురువారం రోజున చోటుచేసుకుంది .ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం కురవి మండలం సూదన్పల్లి నాగలక్ష్మి కి సిద్దిపేట జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన భాస్కర్ కి వివాహం జరిగింది. బుధవారం మరువెల్లి నిమిత్తం పెళ్లికూతురు కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి బొలెరో వాహనంలో వెంకటాపురం నుండి సుదనపల్లికి వెళ్తుండగా బుధవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో కొత్తపల్లి గ్రామ శివారులో ఆగి ఉన్న బొలెరో ను అతివేగంతో వస్తున్న బోర్వెల్ డీసీఎం ఢీ కొట్టింది. ఈ ఘటనలో రెడ్డబోయిన స్వప్న (16) శ్రీనాథ్ (6)కమలమ్మ (55) ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. బొలెరోలో ఉన్న మిగతా 9 మంది వ్యక్తులకు తీవ్ర గాయాలు అవడంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. ఈఘటనపై వెంకటాపురం సంబంధించిన రెడ్డబోయిన శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపారు.

# భారీ వర్షాల నష్టంపై సీఎం సమీక్ష

### 12 జిల్లాల్లో తీవ్ర ప్రభావం

### ప్రజలకు అండగా ప్రభుత్వం : సీఎం రేవంత్ రెడ్డి







**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31: (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో భారీ వర్షాలతో జరిగిన పంట, ఆస్తి, ప్రాణనష్టాలపై సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌తో పాటు రాష్ట్రస్థాయి అధికారులు, 12 జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు.

**నష్టాన్ని పూర్తిగా అంచనా వేయండి**

క్షేత్రస్థాయిలో పర్యటించి పంట, పశుసంపద, ఇన్ఫ్రాస్ట్రక్చర్ నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులతో సమన్వయంగా పనిచేసి ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన వివరాలు సేకరించాలని సూచించారు.

**కేంద్ర నిధులపై చర్యలు వేగవంతం చేయాలి**

తుఫాను ప్రభావంతో 12 జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగిందని పేర్కొంటూ, కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టడంలో ఎటువంటి అలసత్వం వద్దని సీఎం హెచ్చరించారు. "రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర నిధులను రాబట్టేందుకు చర్యలు తీసుకుంటుంది," అని స్పష్టం చేశారు.వరదల సమస్యకు తాత్కాలికం కాకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. "సమన్వయ లోపం వల్ల సమస్యలు పెరుగుతున్నాయి. అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేయాలి," అని సీఎం అన్నారు.

**నాలాల కబ్జాలకు తావులేదు**

నాలాలపై అక్రమ కబ్జాలను ఏ స్థాయిలోనైనా సహించబోమని ఆయన స్పష్టం చేశారు. "పది మందికోసం పదివేల మందికి నష్టం జరగకుండా చూడండి. కబ్జాలను తొలగించడంలో రాజీ లేదు," అని స్పష్టం చేశారు. వరదల్లో ప్రాణ నష్టం చోటుచేసుకున్న కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైందని సీఎం తెలిపారు. అలాగే, పంటనష్టం, పశుసంపద నష్టం వాటిల్లిన వారికి తగిన పరిహారం అందించాలని సూచించారు. ఇసుక మట్టితో నిండిన పొలాలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇండ్లు మునిగిన వారికి రూ. 15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించే ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ఇండ్లు కోల్పోయిన నిరాశ్రయ కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడంపై కూడా ప్రభుత్వం పరిశీలన జరుపుతుందని వెల్లడించారు.

**వాతావరణ మార్పులకు దీర్ఘకాలిక వ్యూహం**

"క్లౌడ్ బరస్ట్‌లు ఇప్పుడు సాధారణమవుతున్నాయి. దీని శాశ్వత పరిష్కారం కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలి," అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పనిచేసి స్మార్ట్ సిటీ పనులపై ప్రత్యేక నివేదిక సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు.

# రన్ ఫర్ యూనిటీ లో ఉత్సాహంగా పాల్గొన్న యువకులు

### -విజేతలకు నగదు బహుమతి అందజేసిన రూరల్ సిఐ

**ఇల్లందకుంట,అక్టోబర్31 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట నుండి సిరిసేడు వరకు 2కి.మీ రన్ ఫర్ యూనిటీ ని ఇల్లందకుంట ఎస్సై క్రాంతికుమార్ ప్రారంభించారు.. రన్ ఫర్ యూనిటీ కార్యక్రమానికి ఇల్లందకుంట మండలంలోని యువకులు ఉత్సాహంగా పాల్గొని రెండు కిలోమీటర్ల రన్ లో బహుమతులు పొందారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలు, పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా వారి త్యాగాలను స్మరిస్తూ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పిలవగానే హాజరైన యువకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.. రెండు కిలోమీటర్ల రన్ లో పాల్గొన్న



యువకులకు సిరిసేడు గ్రామానికి చెందిన కొక్కుల దేవేందర్ నిమ్మరసాన్ని అందించారు. ఈ రన్ పోటీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు నగదు బహుమతి అందించారు.

# భారీ వర్షాలకు 15ఎకరాల్లో వరి పంట నష్టపోయిన కౌలు రైతు

### - అప్పులు చేసి పంట వేశానన్న రైతు తిరుపతిరావు- ప్రభుత్వం ఆదుకోవాలని రైతు దంపతుల విజ్ఞప్తి

**చిగురుమామిడి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి):** :రెండు రోజులపాటు కురిసిన అకాల వర్షాలకు 15ఎకరాల్లో వేసిన వరి పంట పూర్తిగా నేలమట్టం అయిందని,ప్రభుత్వం సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన కౌలు రైతు పేరాల తిరుపతిరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.లక్షలాది రూపాయల అప్పుచేసి పెట్టుబడి పెట్టి రెండు రోజుల్లో కోత కోసి ఇంటికి రావలసిన వరి పంట నీటిలో మునిగి మొలకెత్తుతుందని దీంతో సర్వం నష్టపోయామని బాధిత కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటివరకు అధికారులు ఎవ్వరు వచ్చి నష్టపోయిన తమ పంటపై సర్వే చేయలేదని రైతు దంపతులు తెలిపారు.ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలకు తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని కంటతడి పెట్టారు.తాము మొత్తం



25ఎకరాల్లో వరి పంట వేశానని రైతు పేర్కొన్నారు. నష్టపోయిన బాధిత రైతును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని దొబ్బల బాబు ప్రభుత్వాన్ని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన వొడితల ప్రణవ్

### -కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నెరవేరుతున్న పేదింటివారి సొంతింటి కల

### -లబ్ధిదారుల కళ్ళల్లో వెల్లివిరుస్తున్న ఆనందం



**జమ్మికుంట, అక్టోబర్31( ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో పేదింటి వారి సొంతింటి కళ నెరవేరుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం జమ్మికుంట పట్టణ పరిధిలోని 11వ వార్డు మోత్కులగూడెంలో ఎడ్ల సునీత-సంపత్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికిఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వని భారాస పార్టీ ఇండ్ల విషయంలో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని,వారు చేయలేని పనిని తాము అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లలోనే నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం కేటాయించిందని,దాంట్లో భాగంగా జమ్మికుంట పట్టణ పరిధిలోని మిగతావి కూడా బేస్మెంట్,స్లాబ్ లెవల్ వరకు పూర్తి అయ్యాయని వాటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీ మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఉచిత బస్ సౌకర్యం,సన్న బియ్యం,రేషన్ కార్డులు ప్రజలకు అందజేశామనీ ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు.రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల అధ్యక్షులు,జమ్మికుంట మాజీ తాజా కౌన్సిలర్లు,పట్టణ,మండల మహిళా అధ్యక్షురాల్లు, సీనియర్ నాయకులు,బ్లాక్ కాంగ్రెస్,బీసీ,ఎస్సీ,మైనారిటీ,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా: చల్లా ధర్మారెడ్డి



**దామెర, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):** కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని, కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. దామెర మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తుత్తురు సత్యం తల్లి లచ్చుమ్మ ఇటీవలే మృతిచెందగా నేడు వారి కుటుంబాన్ని చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా లచ్చుమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాక గ్రామంలో పశువైద్య శిభిరం




**శాయంపేట అక్టోబర్ 31 ప్రజాజ్యోతి:** పశుసంపదలో అగ్రస్థానంలో నిలిచిన పత్తిపాక గ్రామంలో ఉన్నటువంటి పశువులకు శుక్రవారం స్థానిక పశువైద్యాధికారి సునిల్ మరియు ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా 120 తెల్లజాతి పశువులకు 125 నల్ల జాతి పశు వులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ప్రజ్వాల్ సంస్థ గ్రామ కార్యకర్త పోరండ్ల భానుమతి మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు నివారణకు టీకాలు వేయించి మూగజీవాలను రక్షించు కోవాలని రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రవి రమేష్ బాబు, సదానందం, ప్రజ్వాల్ డైరెక్టర్ ఎడ్ల రజిత పిన్నింటి కిషన్ రెడ్డి చిట్టీరెడ్డి జయపాలరెడ్డి రాజిరెడ్డి చిట్టీరెడ్డి సాంబరెడ్డి బొగం సాంబరాజు మందడి రాజు పున్నం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన వీడ్కోలు

**వేములవాడ, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):** కొమరవెల్లి దేవస్థానంలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన సిరిగిరి శ్రీరాములు, శ్రీ రాజరాజేశ్వర దేవస్థానంలో విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందిన వాల్మీకి కృష్ణలకు వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమానికి ఈఈ రాజేష్, ఏఈవో శ్రవణ్ కుమార్ ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వంశీ మోహన్ శర్మ, టీఎన్జీవో రాష్ట్ర నాయకులు ఎడ్ల శివ సాయి, వేద పండితులు, ఇతర ఆలయ ఉద్యోగులు హాజరై, సిరిగిరి శ్రీరాములు, వాల్మీకి కృష్ణలకు శాలువాతో ఘన సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జిఓస్ స్పెషల్ యూనిట్ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు, ఆలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.